రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

ఫిబ్రవరి 16, 2014

# పార్లమెంటులో చట్టాలను అడ్డుకోవడానికి కాంగ్రెస్ బాధ్యులా, కాదా?

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

మనము పార్లమెంటు సమావేశం చివరి వారంలో ప్రవేశించ బోయేప్పుడు, మనము లేవనేట్టాల్సిన ఒక సరైన ప్రశ్న ఏమిటంటే – ఇప్పుడు ఆగిఉన్న చట్టాలను ఆమోదించక పోవడానికి ఎవరు బాధ్యులు? బీజేపీ పార్లమెంటులో అవినీతి వ్యతిరేక చట్టాలను అడ్డుకొంటున్నది, అని కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధి నిన్న ప్రకటించారు.

నిజమేమిటంటే కాంగ్రెస్ తమ పదేండ్ల పదవీకాలం ముగిసే సమయానికి కొన్ని చట్టాలను గురించి ఆలోచించింది. ఈ సమయానికి అది ఉభయ సభల్లో దాని ఆధిక్యతను కోల్పోయింది. వాటిలో రోడ్డుప్రక్కన అమ్మకందారులకు రక్షణ కల్పించడం లేక బున్దేల్ఖండులో కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు లాంటి చాలా చట్టాలు విషయంలో వివాదమేమీ లేదు. వీటిని కొంత చర్చించి ఆమోదించవచ్చు. వికలాంగుల ఆభివృద్ధిని కాంక్షించే చాలా సంస్థలు వారి అవసరాలకు సంబంధించిన పలు చట్టాలను పరిగణనలోకి తీసుకొని ఆమోదించాలని కోరుతున్నాయి. నిన్న రాహుల్ గాంధి అవినీతి వ్యతిరేక చట్టాలను బీజేపీ అడ్డంకులు కల్పిస్తుంది అన్నట్టు, ఎన్నో వర్గాల వారు వారికి సంబంధించిన చట్టాల విషయంలో కూడా వారికి ఇదే చెబుతున్నారు.

ఈ విషయంలో నిజాలను పూర్తిగా విశదీకరించాలి. ఈ చట్టాల విషయంలో బీజేపీకి ఎటువంటి అభ్యంతరాలూ లేవు. వాటికి మా మద్దతు ఉన్నది. పార్లమెంటు ఉభయ సభల్లోనూ ఒక్క బీజేపి సభ్యుడు కూడా సభకు

అంతరాయం కలిగించలేదు. ఒక్క బీజెపీ సభ్యుడు కూడా నిరసనరూపంలో సభ మధ్యకు వెళ్ళలేదు. మేము ప్రతి రోజు ఉదయం పార్లమెంటులో కలుసుకొంటాము. ఆమోదించాల్సిన ఆంధ్ర ప్రదేశ్ విభజన బిల్లుకు సంబంధించి సభలకు అంతరాయం కలుగుతున్నది. సభలను కొనసాగించలేని పరిస్థితుల్లో సభాధ్యక్షులు ఇరువురూ సభలను పదేపదే వాయిదా వేస్తున్నారు. చాలా మంది కాంగ్రెస్ సభ్యులు సభలకు ప్రతి రోజు అంతరాయం కలిగిస్తున్నారు. సభకు హాజరయ్యే సమయముగానీ లేక వారి పార్టీ సభ్యులు సృష్టిస్తున్న అంతరాయాలను గుర్తించడానికి రాహుల్ గాంధి వద్ద సమయం ఉన్నదని నేను అనుకోను. 2జి స్పెక్ట్రం కేటాయింపులు, బొగ్గు క్షేత్రాల కేటాయింపులు, కామన్ వెల్త్ గేమ్స్ నిర్వహణలో జరిగిన కుంబకోణాలపై ఒక్క మాట కూడా మాట్లాడని ఆయనకీ అవినీతి అనేది భారత రాజకీయాల్లో ఒక పెద్ద సమస్యగా ఇంత ఆలస్యంగానయినా తెలిసొచ్చింది. ఇంత ఆలస్యంగా ఆ విషయాన్నీ గుర్తించినందుకు జబ్బ చరుచుకోకుండా, వారి పదవీ కాలం చివరిలో ఈ చట్టాలను ప్రతిపాదించినందుకు ప్రజల విశ్వాసాన్ని కోరకుండా, రాహుల్ గాంధి అంతర్మదనం చేసుకొని, ఈ చట్టాలు ఎందుకు నిలిచిపోయాయి అన్న ప్రశ్నకు నిజమైన జవాబులు వెతుక్కోవాలి. కాంగ్రెస్ సభ్యులు అంతరాయం కలిపించడం వలన ఇది జరిగింది. ఆ చట్టాలు ఆలస్యం ఎందుకు అవుతున్నాయంటే ప్రభుత్వం సభల్లో శాంతిని నెలకొల్పలేకపోవడం వలన. రాహుల్ గాంధి ఈ సత్యాలను తెలుసుకొని, ఆయన పార్టీ ఆ తప్పులను తీర్చిదిద్దుకొంటే, వీటిలో చాలా బిల్లులకు మద్దతునివ్వడంలో బీజేపికి ఎటువంటి కష్టమూ లేదు.

✶✶✶✶✶